నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం | జులై 08, 2024 | www.navatelangana.com

నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటన



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి ఉదయం 8 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10 గంటలకు కేతేపల్లి మండల కేంద్రానికి చేరుకుంటారు. అక్కడ ట్రామ కేర్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడి నుండి కనగల్లు మండలం ఏమిరెడ్డి గుడెం చేరుకుంటారు. మధ్యాహ్నం12:30 గంటలకు అక్కడ స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళతారు.

'వీఆర్వోల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్ర గ్రామ రెవిన్యూ అధికారుల సంఘము జెఏసీ పిలుపు మేరకు వీఆర్వోల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ఆదివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలని పలు విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అన్ని సమస్యలు విన్న తర్వాత విలేజ్ రెవిన్యూ సిస్టమ్ రిస్టోర్‌లో భాగంగా మీ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే చెప్పినట్లు విఆర్‌ఓ సంఘం డివిజన్ అధ్యక్షులు సయ్యద్ నజీర్ తెలిపారు. సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ నజీర్ నాయకులు దాసరి పీరయ్య, దార వెంకటయ్య తక్కెల్లా రవి, పెదమామ శ్రీను ఇతర విఆర్వోలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

- మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-హాలియా

రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డిల మీటింగ్ రెండు రాష్ట్రాలకు మంచి పరిణామం అని, రాష్ట్ర ప్రయోజనాలకు దెబ్బతినకుండా చర్యలు ఉండాలని మాజీ శాసనసభ్యులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా కృష్ణా గోదావరి జలాల విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన విద్యుత్ బకాయిలను, ఉద్యోగుల బదిలీలు, ఏపీలో కలిసిన గ్రామాలపై చర్చ చేసి మంచి నిర్ణయం తీసుకోవాలని, ప్రధాన రహదారుల విస్తరణ, నదులపై బ్రిడ్జిలు, రెండు రాష్ట్రాల ఆస్తి పంపకాలలో రాష్ట్ర ప్రయోజనాలకు



భంగం లేకుండా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇద్దరు ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి విభజన హామీలను అమలు చేయించాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా సాధించడంలో, రాష్ట్రాలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించాలని, రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనానికి సీఎం ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల అభివృద్ధికి సహకరించాలని, రాష్ట్రాల మధ్య తగువు లు పెట్టే పద్ధతి కాకుండా ఉన్నటువంటి తగువు లు తీర్చే పద్ధతుల్లో కేంద్రం వ్యవహరించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కూన్ రెడ్డి నాగిరెడ్డి, చినపాక లక్ష్మీనారాయణ, ఇండియా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, నిడమనూరు మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, ఖమ్మంపాటి శంకర్, గోవర్ధనమ్మ, శంకరయ్య, రవి నాయక్, దోరేపల్లి మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాన-చిట్యాలటౌన్

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ ఏడు నెలలుగా ప్రదక్షిణాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడు నెలలుగా ప్రజా సమస్యలను పట్టించుకోవటం లేదని ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయటం లేదని ఆరోపించారు. వ్యవసాయ పనులు ప్రారంభమయిన నేటి వరకు పెట్టుబడి సాయం అందలేదని, పంటలకు బోనస్‌లు అందివ్వటం లేదని, రైతులకు రూ.2 లక్షలు ఒకేసారి రుణమాఫీ చేయలేదని ఆరోపించారు.సకాలంలో వర్షాలు పడక రైతులు ఇబ్బందులు పడుతున్నప్పటికి, 24 గంటల విద్యుత్



వ్యవసాయానికి అందటంలేదని అయినప్పటికి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఆవుల అయిలయ్య, కొలను వెంకటేష్, బత్తుల నర్సింహాగౌడ్, కోయగూర నర్సింహా, నాతి శ్రీను, సాయి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

కారు ప్రమాదంలో టాటా ఏసీ డ్రైవర్ మరణించగా, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని కోదాడ- జడ్చర్ల హైవేపై అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. గుడిపల్లి ఎస్సై డి నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రేబల్లి అజయ్(20) గత కొంతకాలంగా టాటా ఏసీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గుడిపల్లి వైపు నుండి పీఏపల్లికి టాటా ఏసీలో కోళ్లను తీసుకొస్తూ అంగడిపేట ఎక్స్ రోడ్డుపై పెద్దవూర నుండి కొండ మల్లేపల్లి వెళుతున్న కారు అతివేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న టాటా ఏసీని ఢీకొట్టడంతో ఫల్టీ కొట్టి డ్రైవర్ మృతి చెందగా, అందులో ఉన్న గిరి స్వల్ప గాయాలతో బయ టపడ్డాడు. మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి శవపంచనామ అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని తెలియజేశారు. మృతుని తండ్రి రమణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ సమన్వయం చేయగా ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటం పురుడు పోసుకున్న రోజు జులై 7 అని అన్నారు. ఇదే రోజు మాదిగల ఆరాధ్య దైవం మందకృష్ణ మాదిగ పుట్టినరోజు అని గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగ వయసు 60కి చేరుకుందని, తన 60 ఏళ్ల సుదీర్ఘ జీవితకాలంలో 30 ఏండ్లుగా మాదిగ, మాదిగ ఉప కులాల పిల్లల భవిష్యత్‌కోసం పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి పెరిక శ్రీనివాస్‌మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకపల్లి నగేష్‌మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల సన్నీమాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు మాసార వెంకన్నమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఏడుకొండలు మాదిగ, మహిళా అధ్యక్షురాలు కొరపాటి కమలమ్మ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు భూషిపాక రణవీర్ మాదిగ పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మండలంలోని చిట్యాల, గుండ్రాంపల్లి గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ముప్పయివ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాలలో ఆ సంఘం జిల్లా నాయకుడు ఎరసాని గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం జెండాను ఆ సంఘం నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి శంకర్ మాదిగ, గుండ్రాంపల్లి గ్రామంలో ఆ సంఘం జిల్లా నాయకులు బుస్సు శంకర్ మాదిగ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నోముల పురుషోత్తం, బుస్సు శంకర్. గంగాపురం లింగస్వామి, కర్రె లింగస్వామి, పాల శ్రీను, పోలిమెర దశరథ, నందిపాటి సురేష్, గుండ్రాంపల్లిలో జరిగిన కార్యక్రమంలో బుస్సు మధుసూధన్, అంబాల ప్రవీణ్, బుస్సు వరప్రసాద్, నర్సింహా, సాయిలు, శంకర్, శ్రీకాంత్, లింగస్వామి పాల్గొన్నారు.

నకిరేకల్ : ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్‌లో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల సైదులు మాదిగ, బోడ సునీల్ మాదిగ, మాచర్ల సుదర్శన్ మాదిగ, వంగూరి ప్రసాద్, ఎంఎస్ ఎఫ్ నాయకులు నకిరేకంటి వెంకన్న ,మాచర్ల జగ్జీవన్ రామ్, సుధీర్ ,సందీప్ ,నరేష్, రామకృష్ణ, శ్రీను, అర్జున్, గోపి, సాయి, సుందర్, సతీష్, నాగార్జున, శివ పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-మిర్యాలగూడ

అడ్వకేట్ ఫర్ జస్టిస్ ది లీగల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక నారాయణ పాఠశాల (నాగార్జున డిగ్రీ కాలేజీ)లో నూతనంగా అమల్లోకి వచ్చిన చట్టాలపై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎల్ హెచ్ రావు (తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ సీనియర్ ఫ్యాకల్టీ) పాడిచేటి శ్రీనివాస్ తెలంగాణ హైకోర్టు న్యాయవాది ముఖ్య అతిథులుగా హాజరై నూతన చట్టాలపై విస్తృత అవగాహన కల్పించారు. నూతన చట్టాల మార్పుపై వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అడ్వకేట్ ఫర్ జస్టిస్ ది లీగల్ సొసైటీ ప్రెసిడెంట్ అలుగుబెల్లి భూపతి రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. భవిష్యత్తులో సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు అలుగుబెల్లి స్వరాజ్యం, కార్యదర్శి మచ్చ మధుకర్, దాసరాజు శ్రీనివాస్, పృథ్వీరాజ్, గణేష్,జ్యోతి, అప్పో కృష్ణ ప్రసాద్, లింగంపల్లి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు తడకమల్ల రామ రంగారావు, నల్లపు కృష్ణయ్య, గౌరు వెంకటేశ్వర్లు చంద్రశేఖర్‌రెడ్డి బీఎస్ఎన్ రాజు, ప్రభాకర్, స్వర్ణలత, పెయ్యాల ప్రసాద్, నామాల శంకర్ రెడ్డి సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షులను అభినందించిన దైద



నవతెలంగాణ-నకిరేకల్

లయన్స్ క్లబ్, నవ్య క్లబ్, సెంటి నీయల్ క్లబ్ అధ్యక్షులుగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన బచ్చుపల్లి ప్రకాశరావు, ఎన్ రమాదేవి, ఒంటెపాక సోమేశ్ కుమార్‌లను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మెన్ దైద రవీందర్ అభినందించారు. తమ పదవికాలంలో పేదలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించి క్లబ్ సేవలను మరింత విస్తృతపర్చాలని కోరారు.

శ్రీ జగన్నాథుడికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామంలోని శ్రీక్రిష్ణా ఆలయంలో జగన్నాథ రథయాత్ర సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజాకార్యక్ర మాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పామనగుళ్ళ వెంకన్న ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథుడికి ప్రత్యేక పూజలతో పాటు హోమాలను భక్తులు చేశారు. ఈ సందర్భంగా పూజల్లో పాల్గొన్న వారికి తీర్థ ప్రసాదాలను, అన్న ప్రసాద వితరణను అందజేశారు.అనంతరం భజన కార్యక్రమాలను భక్తులు నిర్వహించారు.

టీడీపీ సమావేశానికి తరలిన నాయకులు



నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ తెలుగుదేశం కేంద్ర కార్యాలయం హైదరాబాద్‌లో నేడు జరిగే సమావేశానికి ఆదివారం నకిరేకల్ నుండి టీడీపీ నాయకులు తరలివెళ్లారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య తెలిపారు. హైదరాబాద్‌కు వెళ్లిన వారిలో టీడీపీ దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, నకిరేకల్ మండల అధ్యక్షులు అంతటి రాములు, కొండ్లె ప్రవిణ్, వీర్లపాటి రమేష్, కట్టంగూర్ మండల ఉపాధ్యక్షులు దేందె సైదులు, చిరంజీవి తదితరులు ఉన్నారు.

21న కాళికామాత బోనాల పండుగ

నవతెలంగాణ-నకిరేకల్



శ్రీ స్వయంభు కాళికామాతా దేవాలయ 12వ సంవత్సరం ఆషాడమాసం బోనాల పండుగను ఈనెల 21న దేవాలయ వ్యవస్థాపక చైర్మెన్ బ్రహ్మ దేవర రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆ కమిటీ సభ్యులు నిర్ణయించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, దికొండ ప్రకాష్, ఉయ్యాల శ్రీను, మిర్యాల కనకయ్య, ఊర శ్రీనివాసులు, మార్త నాగయ్య, మోర వేణు కుమార్, పల్లెల యాదగిరి, ఒంటెపాక అంబేద్కర్, మాసరం సోమయ్య, దాసరి రామచంద్రయ్య డీకొండ ధనమ్మ, ఉయ్యాల సైదులు, బుచ్చాల వెంకన్న, బోడ సంపత్, నాగరాజు పాల్గొన్నారు.

నూతన రేషన్ షాపులు ప్రారంభం

నవతెలంగాణ-చండూరు



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని షాపు నెంబర్ 5, 6 నూతన రేషన్ షాపులను మున్సిపాలిటీ వైస్‌చైర్మెన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలకు సౌఖ్యంగా ఉండడానికి నూతన రేషన్ షాపులు ఏర్పాటు చేశామన్నారు.ప్రభుత్వం అందించే సబ్సిడీ వస్తువులను లబ్దిదారులకు సమయపాలన పాటించి అందించాలన్నారు. ఈ కార్యకమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్ర శేఖర్ గౌడ్, జిల్లా ట్రాస్మా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు కౌన్సిలర్లు మంచుకొండ కీర్తి సంజయ్, నూతన డీలర్లు కారింగు వినోద్ కుమార్, జనగం పావని, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ముజ్జు, సంకోజు దుర్గమ్మ బ్రాహ్మమ్ మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం,పల్లె వెంకన్న, కారింగురామ్మూర్తి, భూతరాజు దశరథ, భీమనపల్లి శేఖర్, భూతరాజు వేణు, పన్నాల లింగయ్య, ఐతరాజు మల్లేష్, పున్న ధర్మేందర్, కల్లెట్ల మారయ్య, గండూరి జనార్ధన్, ఇరిగి వెంకటేశం, పాల్గొన్నారు.

కాలుష్యం వెదజల్లే కంపెనీల యాజమాన్యం చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో కొద్ది నెలల నుండి వెంకటేశ్వర రైస్‌మిల్లు, వెంకటేశ్వర ఇండస్ట్రీస్, కే ఎం సిల్ ఫ్యాక్టరీల నుండి నల్లటి పొట్టుతో కూడిన బూడిద ఇండ్లలోకి వచ్చి తినే ఆహార పదార్థాలపై, మంచినీళ్లలో పడుతున్నడం వల్ల ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారని ఆదివారం బీజేపీ జిల్లా నాయకులు చికిలం మెట్ల అశోక్ ఒక ప్రకటనలో అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు హైదరాబాదు రోడ్డుకు ఇరువైపులా ఉన్న వెంకటేశ్వర ఫార్ బాయిల్డ్ రైస్ మిల్, వెంకటేశ్వర ఇండస్ట్రీస్, కేఎంసిల కంపెనీలపై వెంటనే తగిన చర్యలు తీసుకొని చిట్యాల పదో వార్డులో ముత్యాలమ్మ గూడెం కాలనీలో నల్లటి బూడిద రాకుండా అరికట్టాలని, సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతూ ఈ సంతకాలు సేకరించిన వినతిపత్రాన్ని సోమవారం ఎంపీడీవో ఆఫీస్‌లో జరిగే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తామని అన్నారు.

రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్



ఈ నెల 15 నుండి 17 వరకు అనుమకొండలో జరిగే కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక కృష్ణ కోరారు. ఆదివారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో సామాజిక శిక్షణా తరగతుల కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు.దళితులకు ఉచిత కరెంటు ఇవ్వాలని ప్రత్యేక ఉద్యమం నిర్వహించి సాధించిందన్నారు కులాంతర వివాహాలకు ప్రభుత్వ ప్రోత్సాహం రూ.లక్ష నుండి రూ.2.50 లక్షలకు పెంచడం కేవీపీఎస్ చేసిన పోరాటఫలితమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, అరవింద్, వివిధ ప్రజాసంఘాల నాయకులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, వంటెపాక నాగార్జున, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ అధ్యక్షుడి హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



బహుజన్ సమాజ్ పార్టీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్మ్‌స్ట్రాంగ్ దారుణ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలనీ బీఎస్పీ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు పుట్టల దినేష్ డిమాండ్ చేశారు. పెరంబూర్‌లోని తన ఇంటి సమీపంలో కొందరు పార్టీ కార్యకర్తలతో ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లాడుతుండగా, ద్విచక్ర వాహనాలపై వచ్చిన ఆరుగురు దుండగులు పదునైన ఆయుధాలతో ఆర్మ్‌స్ట్రాంగ్‌ను నరికి చంపి పరారయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించినా అప్పటికే ఆర్మ్‌స్ట్రాంగ్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గతేడాది ఆర్కాట్ సురేష్ అనే గ్యాంగ్‌స్టర్ హత్యకు ఆర్మ్‌స్ట్రాంగ్‌కు సంబంధం ఉందని, ప్రతీకార హత్యే అయ్యుంటుందని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనను పుట్టల దినేష్ తీవ్రంగా ఖండించారు. స్టాలిన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి ఎస్.కె గాలిబ్ గారు సందీప్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి లోని పద్మశాలి కాలనీకి చెందిన నిరుపేద పసునూరి సోనీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది తన కాలేజీ ఫీజులకై గత సంవత్సరం ఎన్నో ఇబ్బందులు పడడంతో తన చదువులకై ఆర్థికంగా సహకరించాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు పైళ్ల సోమిరెడ్డిని సంప్రదించగా ఆదివారం ఆయన వెంటనే స్పందించి తను 5000 వేలు, బాలాజీ జిన్నింగ్ మిల్ ప్రోపరేటర్ అగమాటి రాంరెడ్డి,10000 వేలు, సోమేశ్వర ఆర్ ఎం సి ప్లాంట్ యాజమాన్య సభ్యుడు బిట్ల బాబు, 10000 వేలు, రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లింగాల జైపాల్ రెడ్డి,5000 వేలు అందించి నిరుపేద విద్యార్థిని చదువుకై సహకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఏఋల్లా సుదీర్ రెడ్డి, ఎడమ నర్సిరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకుడు పైళ్ల నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకట్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ,మైనార్టీ నాయకుడు ఎండీ సమీర్ ,యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మూల నర్సింహ, ఎస్ కె అనీఫ్ ధనుజయ్, తదితరులు పాల్గొన్నారు.

రాజుపేట :రాజాపేట పట్టణానికి చెందిన తాళ్లపల్లి వెంకటేష్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడడం జరిగింది. అతను (కొత్తకాలని,రాజపేట గ్రామం) ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆదివారం నిరుపేద తాళ్లపల్లి వెంకటేష్ కుటుంబానికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రాజపేట గ్రామ, రాజపేట మండల ప్రజల సహకారంతో16,190 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఊట్కూరి అశోక్, సట్టు తిరుమలేష, దాచేపల్లి రాజు, ఎర్రగోకుల జశ్వంత్, చిగుళ్ల బిరయ్య, దిడ్డి సత్య నారాయణ, కోయ మధు, మేక సిద్దులు, రాంగోళ్ళ శ్రీనివాస్, బిల్లకూరు నరసయ్య, పెద్దోళ్ల కరుణాకర్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. దాతల నుంచి నిధులు సేకరించిన కోయ మధును పలువురు అభినందించారు.



6 విగ్రహాల ముఖద్వారాలకు రక్షణగా ఐరన్ గ్రిల్స్ వితరణ

నవతెలంగాణ-చండూరు



చండూరు మున్సిపల్ పరిధిలో స్థానిక మార్కోండయ దేవాలయంలోని 6 విగ్రహాల ముఖద్వారాలకు రక్షణగా ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు కొరకు ఆదివారం టిఆర్ ఫౌండేషన్ సౌజన్యముతో రూ.1,20,000 చెక్కును దేవాలయ కమిటీ సభ్యులకు టీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బొబ్బల వెంకట్రామిరెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉభయ దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం,పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, పద్మశాలి సంగం అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య, దేవాలయ కమిటీ అధ్యక్షుడు రవిరాల నగేష్, పద్మశాలి సంగం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, వస్త్రవ్యాపారుల సంఘం నాయకులు కర్నాటి మారుకొండయ్య, ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి

రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్

నవతెలంగాణ-మోత్కూర్



రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేసి, రైతుల ఖాతాలో జమ చెయ్యాలని, రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మోత్కూర్ విలేకర్ల తో మాట్లాడుతూ.వర్షకాలం వ్యవసాయ పనులు ప్రారంభమైన, రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయకుండా, రైతు భరోసా పై, ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో, ప్రభుత్వం, కాలయాపన చేస్తుందని విమర్శించ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి 7500/ రూపాయలు, రైతుల ఖాతాల్లో వెంటనే జమ చెయ్యాలని, ఇది కౌలు రైతులకు కూడా వర్తింప చెయ్యాలని, కోరారు. ప్రభుత్వం వరి దాన్యానికి ఇస్తామన్న బోనస్ క్వింటాలుకు 500/ రూపాయలు , సన్న వడ్లకే అని మెలిక పెట్టకుండా, అన్ని వడ్లకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా, ఏక కాలంలో రుణమాఫీ చేసి, రైతులదరికి వర్తింప చెయ్యాలని కోరారు.

నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
సోమవారం | జులై 08, 2024 | www.navatelangana.com

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య !



నవతెలంగాణ-చివ్వెంల

ఆరోగ్య సమస్యలతో ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గుంజలూరు గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. మండల ఎస్సై కనకరత్నం తెలిపిన వివరాల ప్రకారం.. గుంజలూర్ గ్రామానికి చెందిన పెదపోలు శ్రీనువాస్ గౌడ్(40) అదే గ్రామంలో కొన్నేళ్లుగా కిరాణం దుకాణం నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత 3 సంవత్సరాల నుండి గ్యాస్టిక్ సమస్యతో బాధపడుతూ ఎన్నో హాస్పిటల్‌కు వెళ్లి మందులు వాడినా తగ్గకపోవటం వలన ఆ బాధ భరించలేక శనివారం రాత్రి తన ఇంట్లో ఉరి వేసుకొని వేలాడుతుండగా అతని భార్య చూసి వెంటనే సూర్యాపేటలోని ఓ హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు. అప్పటికే చనిపోయారని వైద్యులు చెప్పారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కనకరత్నం వెల్లడించారు.

వానలు కురవాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

ఎండిపోతున్న పంటలను చూసిన రైతన్నలు వాన దేవుడా కరుణించవా అంటూ మండల పరిధిలోని నశింపేట గ్రామంలో వరుణుడికి ఆదివారం వరద పాశం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు ఎలాంటి తారతమ్యం లేకుండా బొడ్రాయికి, ముత్యాలమ్మ తల్లికి, గంగాదేవమ్మ తల్లికి, ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించి పసుపు కుంకుమలతో అలంకరించి నీటితో అభిషేకం చేసి వరుణ దేవుడిని వేడుకున్నారు. అనంతరం గ్రామస్తులు చెరువు దగ్గరికి వెళ్లి కట్టమైసమ్మ తల్లిని పూజించి, చెరువులో ఉన్న నీళ్లను పూలతో పూజించి ఆ నీటిని తెచ్చి గంగను కడిగి అలంకరించి పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి తెచ్చిన కొంచెం కొంచెం బియ్యం, బెల్లము, పాలు, కొబ్బరి కుడుకలతో పాయసం వండి వరునికి నైవేద్యంగా ఒక రాతి బండపై పోసి మగ పిల్లలతో ఆ వరద పాశంని చేతితో తాగకుండా నాలుకతో ఆ నైవేద్యాన్ని స్వీకరించారు.

అర్హులందరికీ రైతు భరోసా వర్తింపజేయాలి

- ధరణిలో నమోదు కాని రైతులకూ రైతు భరోసా అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తదుపరి రైతుబంధు స్థానంలో రైతు భరోసా పథకం అమలు చేయాలని ప్రభుత్వం భావించింది రైతుబంధు నిబంధనలను మార్చి కొత్త మార్గదర్శకాలతో అర్హులైన రైతులకు రైతు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం పని ప్రారంభించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగానూ జిల్లా వ్యాప్తంగాను వివిధ వర్గాల రైతుల నుండి ప్రజల నుండి ప్రజాఅభిప్రాయ సేకరణ జరుపుతున్నారు. ఇటీవల జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి కూడా హుజూర్ నగర్‌లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు. వివిధ వర్గాల రైతుల నుండి అభిప్రాయాలు సేకరించారు. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం వాటికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వం కూడా భావిస్తున్నట్లు తెలిసింది. రైతులకు పెట్టుబడి భారం ఆర్థికంగా అవుతుండటం సరైన గిట్టుబాటు ధర లేకపోవడం పండించిన పంటలకు ఫలితం రాకపోవడంతో గత ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో ఈ రైతుబంధు పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకం ప్రవేశపెట్టిన మొదట్లో ఎకరాకు రూ.4000 చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఆ తర్వాత పెట్టుబడి సాయాన్ని ఒక్కో విడుదకు ఎకరాకు రూ.5000 చొప్పున అందజేసింది. పథకం ఉద్దేశం మంచిగానే ఉన్నప్పటికీ రైతులకు మేలు జరుగుతున్నప్పటికీ అమలలో లోపాలు ఉన్నట్లు క్షేత్రస్థాయిలో పలు రకాల వర్గాల నుండి విమర్శలు వచ్చాయి. పంటలు సాగు చేసే రైతులకే కాకుండా రాళ్ళ, గుట్టలు, బీడు భూములు, వెంచర్లు, సాగుకు అనుకూలంగా లేని భూములకు సైతం రైతుబంధు డబ్బులు అమలయ్యాయి అని విమర్శలు ఉన్నాయి. ఈ విమర్శలు అన్నిటిని పరిగణలోకి తీసుకొని ప్రస్తుత ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని పంటలు సాగు చేసే రైతుల భూములకే వర్తింపజేయాలని నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా ప్రభుత్వంపై ఆర్థిక భారం కూడా తగ్గుతుంది. రైతుబంధులో లోపాలను రైతులు ప్రభుత్వం ఉన్నత అధికారుల దృష్టికి వివిధ రూపాల్లో తీసుకువచ్చారు. దీంతో క్షేత్రస్థాయిలో రైతుబంధు అమలులో ఉన్న లోపాలను సరిచేయాలని ప్రభుత్వం నిర్ణయించి రైతులు అభిప్రాయ సేకరణ చేయడం మొదలుపెట్టింది. సూర్యాపేట జిల్లాలో 7,28,482 సాగు విస్తీర్ణం ఉండగా 3,30,326 మంది రైతులు ఉన్నారు.

ధరణిని ప్రామాణికంగా తీసుకోవద్దనే వాదన

రైతు భరోసా పథకం అమలుకు ధరణి పోర్టల్ ద్వారా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులకు మాత్రమే రైతుబంధు పథకాన్ని గత ప్రభుత్వం వర్తింపజేసింది. అర్హత కలిగి ధరణిలో నమోదు గాని రైతులు ఈ పథకానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. తమ భూములను ధరణిలో నమోదు చేసుకోవడానికి అన్నదాతలు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా ధరణి పోర్టల్‌లో నమోదు కాక అనేకమంది కర్షకులు పెట్టుబడి సహాయానికి దూరమయ్యారని వాదనలు వ్యక్తం అయ్యాయి. అర్హులందరికీ పెట్టుబడి సాయం అందించాలనుకుంటే ప్రభుత్వం ధరని పోర్టల్నే ప్రామాణికంగా తీసుకోవద్దని ఇటీవల పలువురు రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అంతే కాకుండా కౌలు రైతులకు కూడా ఈ పథకం అమలు చేసినట్లయితే రైతులకు వ్యవసాయం మీద ఆధారపడి పంటలు పండించే కౌలు రైతులకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుంది.



అర్హులైన రైతులకు వర్తింప చేయాలి: జక్కరు నాగేశ్వరరావు (మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ హుజూర్నగర్)

రైతు భరోసా పథకం అర్హులైన రైతులందరికీ వర్తింపజేయాలి. ఖరీఫ్, రబీ సీజన్లో సకాలంలో రైతు భరోసా నిధులను విడుదల చేయాలి. దాని వల్ల రైతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల దగ్గరికి వెళ్లి పంటల పెట్టుబడుల కోసం రుణాలు తీసుకోవలసిన బాధ తప్పుతుంది, రుణభారం తగ్గుతుంది.



ధరణిలో నమోదు కాని రైతులకూ రైతుభరోసా కల్పించాలి: దొండపాటి ఆదిరెడ్డి (కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర వైస్ చైర్మెన్ అంజలిపురం)

క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు పరిశీలించి ధరణి పోర్టల్‌లో నమోదుకాని రైతుల పంట భూముల వివరాలు సేకరించి వాటి కూడా రైతు భరోసా పథకం అమలు చేసినట్లయితే రైతులకు లబ్ధి చేకూరుతుంది. ప్రభుత్వం ఈ దిశగా ప్రయత్నం చేసి రైతులకు మేలు చేయాలి.



పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్. రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి జి వెంకటయ్య అధ్యక్షతన ఆదివారం స్థానిక టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల పూర్తయిన ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల అనంతరం లెఫ్టోవర్ వేకెన్సీలలో పదోన్నతులను వెంటనే తదుపరి సీనియారిటీ లిస్టులో ఉన్నటువంటి ఎస్జీటీలకు ప్రమోషన్లు కల్పించాలని పేర్కొన్నారు. పాఠశాలలలో పరిశుభ్రత కోసం స్వచ్ఛ కార్మికులను వెంటనే నియమించాలన్నారు. పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులను వెంటనే సరఫరా చేయాలని పేర్కొన్నారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న జీపీఎఫ్ లోన్స్, పార్టైనల్స్, టిఎస్ జిఎల్ఐ లోన్స్, సరెండర్ లీవ్స్ బిల్లులను, పిఆర్సి ఏరియర్స్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నన్నెబోయిన సోమయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య జిల్లా కార్యదర్శులు సిహెచ్ వీరారెడ్డి, బండి పాపిరెడ్డి, వెలుగు రమేష్, ఆడిట్ కమిటీ సభ్యులు చిలుక రమేష్, అకాడమిక్ కన్వీనర్ ఆర్ శ్రీను, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఏలే సీనయ్య, బి రమేష్, ఎన్ సైదా, బి ఆనంద్, ఎం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-తిరుమలగిరి


తిరుమలగిరిలో.

మండలకేంద్రంలోని చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని, మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఆవిర్భావ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహాజన సోషలిస్టు పార్టీ ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పి ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమన్న, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, గొల్ల కురుమకుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కరాజు తిరుపతి, బీసీ సంఘం రాష్ట్ర ఎంప్లాయిస్ నాయకులు గాదరబోయిన లింగయ్య, జైరిపోతు యాదగిరి, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు పత్తేపురం నాగార్జున, ఎంసిపిఐ మండల నాయకులు నలుగురి రమేష్. మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు అంబేద్కర్, జై భారత్ రాష్ట్ర నాయకులు దుస్స రామ్మూర్తి. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, యువజన సంఘం అధ్యక్షులు కందుకూరి విష్ణు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కందుకూరి కృష్ణ. పానుగంటి గణేష్. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కందుకూరి ప్రవీణ్, సంగేపాక రవి, ఫతేపురం సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పోతురాజు సురేష్,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దంతాలపల్లి సోమన్న, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మండల నాయకులు కందుకూరి అంజయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కందుకూరి రమేష్ (నవ్య ఆర్ట్స్) జేరిపోతుల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి, ఏపూరి రాజు మాదిగ పాల్గొని ఆదివారం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని పునస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చలకూరి వెంకన్న మాదిగ, పిడమర్తి బ్రహ్మం మాదిగ, పట్టణ నాయకులు అమరబోయిన ప్రభు మాదిగ, పట్టణ కార్యదర్శి ఏపూరి గోపి మాదిగ, చుక్క గోపి, పాముల శ్రావణ్, రాయల తరుణ్, పంది బ్రహ్మం,పంది సాయి, అరిమెల్ల శివ, ఉప్పెల్లి ఠాగూర్, మీసాల సుధాకర్‌లు పాల్గొన్నారు.

మునగాల: మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడి పాటి కనకయ్య మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్యరాష్ట్ర నాయకులు పిడమర్తి సైదులు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితిజిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ, ఎమ్మార్పీ ఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాత కోట్లనాగరాజు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్. శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్: ఆదివారం ఎంఆర్‌పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపాల్టీ ఆఫీస్ వద్ద ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు రాజన్న మాదిగ అధ్వర్యంలో.. ఎమ్మార్పీఎస్, ఎంఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నియోజవర్గం ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ, ఎంఎస్ పి నాయకులు ఎర్ర వీరాస్వామి మాదిగ,ఎంఆర్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జసైదులు మాదిగ, ఎం ఎం ఎస్ నాయకురాలు మారేపల్లి సావిత్రి ప్రభాకర్ మాదిగ,నాయకులు బోడ శ్రీరాములు మాదిగ, దాసరి వెంకన్నములుగురి రాజు మాదిగ,వెంకటాద్రి ,మిర్యాల చిన్న మాదిగ పాల్గొన్నారు.

చివ్వెంల : మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్నపూర్ణ చార్లెస్ ఆశ్రమంలోని పండ్ల పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి, బొజ్జ సైదులు మాదిగ, మండల అధ్యక్షులు సిరిపంగి నవీన్ మాదిగ, ఆత్మకూరు మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ, రాజు, మిరియాల చిన్ని మాదిగ, బొడ్డు నవీన్ మాదిగ, ప్రశాంత్ మాదిగ పాల్గొన్నారు.



కార్పొరేట్ విద్యాసంస్థలను పూర్తిగా రద్దు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కార్పొరేట్ విద్యా సంస్థలను పూర్తిగా రద్దు చేసి, అందరికీ సమానమైన నాణ్యతతో కూడిన ఉచిత విద్యను శాస్త్రీయంగా అందించాలని పీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పీడీఎస్‌ఎఫ్ కార్యాలయంలో ఆయన కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కరించడకుండా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో పదేళ్ల గడిచినా విద్య, ఉద్యోగాల కావాలన్న ఆకాంక్ష నెరవేరలేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యా రంగాన్ని రక్షిస్తామని, ఫీజు నియంత్రణ చట్టం తీసుకువచ్చి, వ్యాపారాన్ని అడ్డుకుంటామని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ అండతోటి మాఫియాగా మారిన ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. దీని ఫలితంగా విద్యలో అసమానతలు పెరగడం మూలంగా పేదలు చదువులకు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా విద్యా వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. విద్యారంగానికి సరిపడ నిధులు కేటాయించి కామన్ స్కూల్ విధానాన్ని తీసుకువచ్చి అందరికీ విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్, రాజేందర్, నవీన్, నాగరాజు, అజయ్, నితీష్‌లు పాల్గొన్నారు.

ఎస్ఐ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- పోలీసు శాఖలో కులవివక్షపై సీఎం స్పందించాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి



నవతెలంగాణ-సూర్యాపేట

చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండటం వల్లే దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని మరణించాడని, ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎంవిఎన్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ 25 రోజుల కిందటనే తను ఎదుర్కొన్న వివక్ష వేధింపులపై జిల్లా ఎస్పీకి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసిన పోలీసు ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే దళిత ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. సీఐ జితేందర్ రెడ్డి కానిస్టేబుళ్లు కొందరు వేధించిన తీరు వల్లే మనస్తాపానికి లోనయ్యి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ సంఘటన పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలన్నారు.పోలీసు శాఖలో జరుగుతున్న కుల వివక్ష,వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసుల శాఖలోనే కుల వివక్ష కొనసాగితే గ్రామ సీమల్లో సాధారణ దళితుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో రోజురోజుకీ దళితుల పైన దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు.ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మద్రి నాగేశ్వరరావు, జిల్లానాయకులు సైదులు, సుధాకర్,నాగమణి,దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన బేతు కొండయ్య ఇటీవల మరణించారు. ఈ మేరకు ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు బేతు కొండయ్య చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మొలిక మల్లయ్య మృతిచెందగా ఎమ్మెల్యే మందుల సామేలు వారి కుటుంబం నకు చేరుకుని పార్థివ దేహం పై పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే..

మండల కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఏనుగుల నాగేష్ అనితల కూతురు మరియు కుమారుడి నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమనికి ఎమ్మెల్యే మందుల సామేల్ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్, కౌన్సిలర్ బత్తుల శ్రీను, నాయకులు ఎల్సోజు నవీన్, అబ్బాస్ తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





వికలాంగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-కోదాడరూరల్

35 వార్డు కౌన్సిలర్ మేదర్ లలిత పుట్టినరోజు సందర్భంగా కుమారుడు వెంకట్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో దివ్యాంగులకు పండ్లుపంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర, వెంకట్రావు, ఎంకన్న, నవి, మనీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.



చిరువ్యాపారులకు అండగా ఉంటాం

నవతెలంగాణ-కోదాడరూరల్

చిరు వ్యాపారులకు అండగా ఉంటామని, పట్టణంలోని బడ్డీకొట్ల దుకాణదారులు ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ తెలిపారు. ఆదివారం బీజేపీ నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య అధ్యక్షతన మండపం ఏరియా బడ్డీకొట్ల దుకాణదారుల సంఘ సభ్యుల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షులుగా షేక్ నయీమ్, గౌరవ సలహాదారులుగా బోలిశెట్టి కృష్ణయ్య, అధ్యక్షులుగా కాశీన పాండు రంగారావు, ప్రధాన కార్యదర్శి భూసాని మల్లారెడ్డి, కోశాధికారి ఎండి మహమ్మద్, సహాయ కార్యదర్శి వేణుగోపాలరావులను ఎన్నుకున్నారు.

నిధుల జాప్యం.. ఆగిపోయిన పాఠశాల నిర్మాణం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



గ్రామీణ ప్రాంతంలో విద్యను విద్యార్థులకు మరింత చేరువలో తీసుకురావడానికి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి పథకం కింద గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో శిథిలమైన భవనాల స్థానంలో నూతన భవనాల మంజూరు, అదనపు తరగతి గదుల నిర్మాణం మౌలిక వసతుల కొరత తీర్చడానికి మన ఊరు మన బడి పథకం కింద గత ఐదు నెలల క్రితం నూతన భవనాలు నిర్మించడానికి ప్రొసీడింగ్‌లు ఇచ్చారు. టెండర్లను ఖరారు చేసి భవన నిర్మాణ పనులను కాంట్రాక్టర్లకు అప్పచెప్పారు. జూన్ నెల పాఠశాల విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ఈ గదుల నిర్మాణం పూర్తి కావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ఆయా పాఠశాలలో అదనపు గదులను మంజూరు చేసింది. ఆ భవన నిర్మాణ పనులపై సమీక్ష చేస్తూ పూర్తి అయిన నిర్మాణ పనులకు సకాలంలో నిధుల విడుదల చేయటం మరిచిపోయారు. దీంతో కాంట్రాక్టర్లు కొంతమేరకే భవన నిర్మాణాలను పూర్తి చేసి ఆ తదుపరి నిలుపుదల చేశారు. పూర్తి అయిన నిర్మాణ పనులకు బిల్లులు మంజూరు చేయాలని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకపోవడంతో అసంపూర్తిగానే పనులను నిలిపివేశారు. ఏ ఊరు వెళ్ళినప్పటికీ మన ఊరు మనబడి పథకం కింద మంజూరైన గదుల నిర్మాణం అసంపూర్తిగానే మిగిలిపోయింది. కాంట్రాక్టర్లు ఆర్థికంగా ఉన్నచోట ప్రభుత్వం నిధులను సకాలంలో ఇవ్వకున్నా వస్తాయనే ఆశతో తమ సొంత నిధులను వెచ్చించి భవన నిర్మాణాలు పూర్తి చేసి బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. కాంట్రాక్టర్లు ఆర్థికంగా లేని కొన్నిచోట్ల అసంపూర్తిగా మిగిలిపోయాయి. హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని ముత్యాలమ్మ గుడి సమీపంలో ఉన్న పాఠశాల తరగతి గదుల నిర్మాణం అసంపూర్తిగానే నిలిచిపోయింది. స్లాబ్ వేసి వదిలిపెట్టారు. ఇదే పరిస్థితి జిల్లా వ్యాప్తంగాను రాష్ట్రవ్యాప్తంగానూ ఉన్నది. ప్రధానమైనటువంటి కారణం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం తరగతి గదుల నిర్మాణాలు పూర్తయిన మేరకు నిధులు విడుదల చేయాలని కాంట్రాక్టర్లు మండల స్థాయి ఇంజనీరింగ్ అధికారుల నుండి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు తెలియజేసినప్పటికీ కూడా ఫలితం లేకుండా పోయింది. ముఖ్యంగా సచివాలయంలో ఉన్న ఆర్థిక శాఖ అధికారులు అవినీతికి పాల్పడుతుండటం కూడా ఒక కారణంగా మారిందని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ లక్ష్యం దెబ్బతిన్నది పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నప్పటికీ గదుల నిర్మాణం పనులు పూర్తి కాకపోవటంతో గత్యంతరం లేక ఇరుకు గదుల్లోనూ పేచ్చు లూడిన సరియైన కిటికీలు వసతి లేని ఇరుకుదులలోనే విద్యార్థులు తమ విద్యను కొనసాగించవలసి వస్తుంది. వర్షాలు లేని పక్షంలో పాఠశాల ఆవరణలో ఆరు బయటనే చెట్ల కింద విద్యాభ్యాసం చేస్తున్నారు. హుజూర్నగర్ మండల పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికల హైస్కూల్ మాచవరం జంగాల గూడెం బూరుగడ్డ సీతారాంనగర్ మల్లన్న నగర్ కరక్కాయల గూడెం తదితర 12 పాఠశాలలో మన ఊరు మనబడి కింద అదనపు తరగతి గదులు మంజూరయ్యాయి. వీటిలో కొన్ని పూర్తయినప్పటికీ మరికొన్ని అసంపూర్తిగా ఉన్నాయి. ఇప్పటికైనా ఆర్థిక శాఖ అధికారులు నిర్మాణాలు పూర్తయిన భవనాలకు మరియు అసంపూర్తిగా ఉన్న భవనాలకు నిధులను విడుదల చేసి సకాలంలో భవన నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
సోమవారం | జులై 08, 2024 | www.navatelangana.com

అరుణాచలానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 19న యాదగిరిగుట్ట నుండి అరుణాచలానికి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బందారం శ్రీనివాస్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో పౌర్ణమి రోజున గిరిప్రదక్షిణ చేసే భక్తులు, ప్రయాణికుల కొరకు ఈనెల 19న రాత్రి 8 గంటలకు యాదగిరిగుట్ట నుండి ప్రత్యేక బస్సులు ప్రారంభమైన 20న ఉదయం కాణిపాకం, సాయంత్రం గోల్డెన్ టెంపుల్ దర్శనాల అనంతరం 21 పౌర్ణమి రోజున ఉదయం అరుణాచలం గిరి ప్రదక్షిణ చేసుకునే అవకాశాన్ని భక్తులకు , ప్రయాణికులకు ఆర్టీసీ ద్వారా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బస్సులచార్జీలు, దర్శనం చార్జీలు, ఇతర వివరాలు, పూర్తి సమాచారం కోసం ఫోన్ నెంబర్లను 9885103165, 7382836203, 9154298676, 9959226310 సంప్రదించాలన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన వడ్ల మల్లేష్ అనారోగ్యంతో మరణించగా ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి మల్లేష్ భౌతికకాయానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్‌బాబు, మదనపల్లి గుండ్లగూడెం మాజీ సర్పంచులు కోటగిరి పాండరి, ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బింగిరవి, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్ పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో మీసాల మల్లయ్య ప్రమాదవశాత్తు కాలుజారి పడడం వల్ల కాలు విరిగింది.రెక్కడేతేగాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చేదోడు వాదోడుగా జీవనం సాగిస్తున్న మీసాల మల్లయ్య ప్రమాదవశాత్తు కాలు విరగడంతో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడ్డది. ఈ విషయాన్ని గ్రహించిన సీపీఐ(ఎం) పంతంగి గ్రామ శాఖ మీసాల మల్లయ్యకు అండగా నిలిచింది.రూ.5వేల ఆర్థికసాయం చేసివారి కుటుంబాన్ని ఆదుకుంది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి అంతటి అశోక్‌గౌడ్, రత్నం శ్రీకాంత్,చిరిక సంజీవరెడ్డి,బోయ యాదయ్య,రొడ్డ భగత్, నక్క లింగస్వామి, నేరేడు మహేష్, బర్రె రాజ్‌పెరియర్, సుక్క రమేష్, సుక్క లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వసతి గృహాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి

నవతెలంగాణ-రామన్నపేట

అత్యంత పేదలే ఉంటున్న సాంఘిక సంక్షేమ విద్యార్థుల వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను ఎస్సీ మోర్చా అధ్యక్షులు బుగ్గ దేవేందర్ ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు సందర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్పోర్ట్స్ మెటీరియల్ కావాలని, కాస్మోటిక్ కింద ఇచ్చే 62 రూపాయల నెల కూడా సరిపోడం లేదని విద్యార్థులు తెలిపారని అన్నారు. 250 రూపాయలకు పెంచాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఎస్సీ వసతి గృహ విద్యార్థుల సమస్యల పరిష్కరించడానికి జిల్లా, రాష్ట్ర అధికారులతో చర్చిస్తామని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఇన్చార్జ్ మాస శ్రీనివాస్,బీజేపీ మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల స్వామి, సీనియర్ నాయకులు గురుకు సైదులు, మొగ్గ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



రైల్వే కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-రామన్నపేట

సౌత్ సెంట్రల్ రైల్వే, గుంటూరు డివిజన్ చిట్యాల-రామన్నపేట స్టేషన్ యూనిట్.07లో గత తొమ్మిది సంవత్సరాలుగా ట్రాక్ మెయిన్టెనర్ గా విధులు నిర్వహిస్తున్న కే.సురేష్ అనారోగ్య సమస్యలతో హాస్పటల్లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందడంతో ఆదివారం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్.శంకర్‌రావు సురేష్ మృతదేహాన్ని సందర్శించి కులమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించి, తక్షణం సహాయంగా రూ 10వేల రూపాయలను అందజేశారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నల్గొండ బ్రాంచ్ రూ 10వేల రూపాయలను మొత్తం రూ 20వేల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నల్గొండ బ్రాంచ్ సెక్రటరీ కే వెంకటేష్, డివిజనల్ యూత్ కోఆర్డినేటర్ వై.నాగిరెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీలు ఎంవీఎస్ సాయిరాం, బి నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్లు స్వామి, బిక్షపతి, బిఈసి మేంబర్లు సత్యనారాయణ, రాజశేఖర్, సతీష్, శివ, కనకరాజు తదితరులు పాల్గొని సంతాపాన్ని తెలియజేశారు.



ఘనంగా సర్వేజనా సుఖినోభవంతు రెండో వార్షికోత్సవం

- ఫౌండేషన్ వ్యవస్థాపకులు సోమ శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

స్వాములవారి లింగోటం గ్రామంలో సర్వేజనా సుఖినోభవంతు వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న యోగ ధ్యాన మందిర్ యొక్క రెండవ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండేండ్లుగా యోగా అధ్యాపకులుగా సేవలు అందించినందుకు ఆదివారం పాలకూర్ల పాండు ఫౌండేషన్ వ్యవస్థాపకులు సోమ శ్రీనివాస్‌రెడ్డి,స్వాములవారి లింగోటం యోగాసాధన సమితి అధ్యక్షులు గంగాపురం గంగాధర్ కమిటీ సభ్యులు బాతరాజు లింగస్వామి, రాచకొండ శ్రీనివాస్,గోద గోవర్ధన్, పాపయ్య గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ వ్యవస్థాపకులు సోమ జనార్ధన్ రెడ్డి 84వ జన్మదిన ఘనంగా చేశారు.అలాగే సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ చైర్మెన్ సోమ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో యోగ చేయడంలో ఆరోగ్యంతో పాటు మనస్సు ఉల్లాసంగా ఉంటుందని తెలిపారు.

ఎంపీటీసీకి సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంతంగి గ్రామ ఎంపీటీసీ ప్రజా ప్రతినిధిగా పనిచేసి పదవీ విరమణ పొందిన బోయ ఇందిర సంజీవను ఆదివారం ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ పంతంగి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ఐదేండ్లు పాలుపంచుకొని తన వంతు కర్తవ్యంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసినటువంటి ఎంపీటీసీగా పదవి విరమణ పొందిన బోయ ఇందిరసంజీవ లను స్థానిక చౌటుప్పల్ మండలకేంద్రంలో వారిని ఘనంగా శాలువాతో సత్కరించారు.ముస్ముందు పదవి లేకపోయినా గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకోవాలని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు.నిత్యం ప్రజల తోటి మమేకమై వాళ్ళ అభివృద్ధికి తోడ్పాటు అందియాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బండ శేఖర్,బొంగు రాజశేఖర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 10,11వ తేదీల్లో..

ఆవాజ్ రాష్ట్ర స్థాయి విద్యా,వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



ఆగస్టు 10, 11వ తేదీలలో భువనగిరి పట్టణంలో జరిగే ఆవాజ్ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని, తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ.జహంగీర్ పిలుపునిచ్చారు.భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆదివారం ఆవాజ్ జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో లౌకికవాద భావాలు సబ్బండ వర్గాల ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించేటట్లు లౌకికవాద ప్రజాతంత్ర శక్తులకు బలం చేకూరేటట్లు ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని అన్నారు. దేశ ప్రజల మధ్య సోదర భావం పెంపొందించి సేవా దృక్పథం కలిగించే విధంగా విద్య వైజ్ఞానిక శిక్షణాతరగతులు దోదపడతాయన్నారు.తరగతుల నిర్వహణ కొరకు ఆహ్వానసంఘం ఏర్పాటుచేశామన్నారు. ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది ఎం ఏ రహీం,ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా షేక్ మీరా ఉపాధ్యక్షులుగా అబ్దుల్ రెహమాన్ ఎండి షాబుద్దీన్ ఎండి పాషా భాయ్ ఎండి రషీద్ ఎండి ఎండి అస్గర్ అలీ ఎండి ఉస్మాన్ ఎండి యాకూబ్ గౌస్ ప్రధాన కార్యదర్శి గా ఎంఏ ఇక్బాల్ కార్యదర్శులుగా మీర్ యూసుఫ్ ఎండి ఇమామ్ పాషా షేక్ ఉమర్ మీర్ ఖాజా అలీ అబ్దుల్ మతిన్ కోశాధికారిగా ఎస్కే లతీఫ్ ప్రచార కార్యదర్శిగా షేక్ హమీద్ పాషా తదితరులను ఆహ్వాన సంఘం కమిటీగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంఏ ఇక్బాల్ ఎస్కే లతీఫ్ ఎస్కే హమీద్ పాషా ఎండి గౌస్‌షేక్ యూసుఫ్ ఇమామ్ పాషా ఎండి షాబుద్దీన్ షేక్ ఉమర్ యాకూబ్ అబ్దుల్ ఉస్మాన్ అబ్దుల్ రెహమాన్ రషీద్ ఎండి జహంగీర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

9న సీత్లాభవాని పండుగ జరుపుకుందాం

- లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యాసంతోష్‌నాయక్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



బంజారా గిరిజనులు ఎంతో పవిత్రంగా పూజించుకునే సీత్లా భవాని (దాటుడు) పండుగను వేర్వేరు తేదీలో కాకుండా అందరూ ఒకేసారి ఈ నెల 9న మంగళవారం రోజున జరుపుకొని బంజారా జాతి యొక్క ఐక్యతను చాటాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్‌నాయక్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతిని పూజించడం ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత అని, ప్రపంచ భిన్న సంస్కృతిలో గిరిజన సంస్కృతి వేరు అని,గిరిజనుల కట్టు బొట్టు వేషాదరణ ఆచార వ్యవహారాలు సంస్కృతి సంప్రదాయాలు అతి పవిత్రమైనదన్నారు. పండుగల సందర్భంగా పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవైతిగా వస్తుందన్నారు. ఏడుగురు అమ్మవార్లు వారు కాళికామాత, తులజా భవాని, మేరమ్మ యాడి,(జగదాంబ మాత) సీతామ్మమాత, మంత్రాల్ మాత, హింగ్లజ్ మాత, ధ్వల్ అంగల్ యాడీలను కొలువు దిర్చి, ప్రజలు పంట పైర్లు పశు సంపద ఆరోగ్యంగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆషాడ మాసం శుక్లపక్షం మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా శీథిల భవాని పండుగను జరుపుకోవడం ఆనవైతిగా వస్తుందని తెలిపారు.ప్రతి సంవత్సరం ఈ మాసంలో వచ్చే నాలుగు మంగళవారంలో వేరు వేరుగా దాటుడు పండుగను జరుపుకుంటున్నారు.అలాకాకుండా ఇకనుంచి బంజారా గిరిజనులంతా ఒక్కటై శుక్లపక్షం (చాందినిరాత్) మొదటి మంగళవారం జరుపుకోవాలని కోరారు లంబాడీ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే స్థితుల భవాని పండుగను జూలై 9 మంగళవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులంతా ఐక్యమై ఒకేసారి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

రైతులకు అందుబాటులో రంగ చంద్రశేఖర్ ఫర్టిలైజర్

- రైతుల శ్రేయసే మా ధ్యేయం
- ఆర్‌సీపీ ఎండి రంగప్రవీణ్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



50 సంవత్సరాలుగా వ్యవసాయ మార్కెటింగ్ అనుభవంతో నాణ్యమైన కంపెనీల విత్తనాలు రైతులకు అందిస్తూ , వారి నమ్మకాన్ని చెడుగొన్న ఏకైక ఫెర్టిలైజర్ షాప్ రంగా చంద్రశేఖర్ ఫెర్టిలైజర్స్ .**రంగా చంద్రశేఖర్ ఫర్టిలైజర్స్ సేవలు**

రైతులకు నాణ్యమైన కంపెనీ విత్తనాలను సరఫరా చేయడం.ఎరువులు పురుగుల మందులు రైతులకు అందుబాటు ధరలకు అమ్మడం.అధిక దిగుబడి కొరకు నూతన వరి విత్తనాలు అందించడం.రైతులకు ఎల్లప్పుడూ అనుభవం కలిగిన కంపెనీల ప్రతినిధులతో సలహాలు సూచనలు అందిస్తూ ఉండడం. హోల్‌సేల్ రేట్లకే రిటైల్ ధరలకు విత్తనాలను అందిస్తూ, వారి నమ్మకాన్ని ఫెర్టిలైజర్ షాప్.

రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందించడం మా ప్రత్యేకత

రంగ చంద్రశేఖర్ ఫర్టిలైజర్స్ ఎండి రంగ ప్రవీణ్



రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందిస్తూ, అవసరమైతే వారికి వ్యవసాయ నిపుణులచే సలహాలు, సూచనలు అందిస్తాం. రైతు సాగు చేసిన పొలాలను సందర్శించి, ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి, రైతుకు చేదోడుగా ఉంటాం.

పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

యాదాద్రిభువనగిరి జిల్లా వ్యాప్తంగా అనేక పరిశ్రమలు ఉన్నాయని వాటిలో మాత్రం స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుంచి బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా,పశ్చిమ బెంగాల్,ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల వారికి తక్కువ వేతనాలకు ఎక్కువ పనులు చేయించు



కుంటున్నారని,దీనివల్ల స్థానిక యువత ఉద్యోగ అవకాశాలు లేక,ఉపాధి లేక గ్రామాలలో కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ అన్నారు.ఆదివారం మండలంలోని జై కేసారం గ్రామంలో యువజన సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మండల పరిధిలో అనేక పరిశ్రమలు ఉన్న స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం వల్ల స్థానిక యువత హైదరాబాద్, భువనగిరి ఇతర ప్రాంతాలకు వెళ్లి చాలీచాలని వేతనాలతో ఉదయం నుండి రాత్రి వరకు వెట్టిచాకిరి చేసి వస్తున్నారన్నారు. స్థానిక యువతకు స్థానిక పరిశ్రమలలో 60 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉన్నా ఏ ఒక్క పరిశ్రమ కూడా వాటిని అమలు చేయకుండా యథేచ్ఛగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని పనిలో పెట్టుకుంటున్నారని విమర్శించారు. గ్రామాలలో పొల్యూషన్ విపరీతంగా ప్రవహిస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు కనీసం స్పందించడం లేదని వారన్నారు. వీరితోపాటు మాజీ డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి బోదాస్ వెంకటేశం, నాయకులు బోదాస్ నరేష్,వనం విజయ్‌కుమార్, పాలమాకుల రాకేష్,పొట్ట సుందర్,రాగీరు నవీన్,రుద్రోగోని మధు, తుపాకులసాయి, డబ్బుటి వంశీ,దొడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఆదివారము జిల్లా నూతన వర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా సంఘం అధ్యక్షులుగా కొండా సైదులు, ప్రధాన కార్యదర్శిగా కొండ్రెడ్డి శ్రీకాంత్, కోశాధికారిగా ఓరుగంటి రవికుమార్, ఉపాధ్యక్షులుగా పెండ్యాల వెంకటేష్, జాయింట్ సెక్రటరీగా మంగా ప్రవీణ్, కాసాని శివ సాయి కృష్ణ ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా రెడ్డి వినోద్ కుమార్, కుమారస్వామి, బింగి వంశీనాథ్, అథ్లెటిక్ మెంబర్ గా చెరక బాబు ఎన్నికయ్యారు ఈ యొక్క ఎన్నికల అధికారులుగా తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ దాసరి సుధీర్ , రిటర్నింగ్ అధికారిగా కిషన్ కేశరాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్లేయర్స్ పబ్బుతి ప్రశాంత్, సురిగి భరత్ కుమార్, సిహెచ్ భావేష్, కొమిర శ్రీ సింహా చరణ్, బి వి కే సుహాస్ పాల్గొన్నారు.



టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షునిగా ఖుర్షీద్‌పాషా

నవతెలంగాణ-ఆలేరుటౌన్

టీయూడబ్ల్యూజే (ఐజేయూ)మండలఅధ్యక్షునిగా మహమ్మద్ ఖుర్షీద్‌పాషా,మండల ప్రధానకార్యదర్శిగా ముల్లెక్కల రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండలకేంద్రంలో రహదారిబంగ్లాలో ఆ సంఘ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా పోతుగంటి సంపత్ కుమార్,సహాయకార్యదర్శిగా జూకంటి బాబు,కోశాధికారిగా కోరుటూరి ఉపేందర్ ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.నర్సింహులు,పోతంశెట్టి కర్నాకర్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆసంఘం జిల్లా,మండల కమిటీసభ్యులు మాధవరెడ్డి,తోట మల్లయ్య, విశ్వనాథం, మల్లేశం,జహంగీర్,శంకర్,ఉపేందర్,సిద్ధార్థ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద చిన్నారులకు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీలోని7 వార్డులో నిరుపేద చిన్నారులకు యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కాసుల భాస్కర్ 70 నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు.పేద విద్యార్థుల కొరకు పనిచేయడం సంతృప్తినిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు.

మాదిగ వర్గీకరణను చేపట్టాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

దేశంలో మాదిగ ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ అన్నారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలో ఉన్న హైదరాబాద్ చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరణ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ చేశారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఈదుముడి అనే చిన్న గ్రామంలో 20 మందితో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం అంచలంచలు ఎదుగుతూ భారతదేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఏకైక కుల సంఘంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు బట్టు రామచంద్రయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బండారు రఘువర్ధన్‌మాదిగ, సందెల శ్రీనివాస్‌మాదిగ,సుర్వంగ సుభాష్‌మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ,ఎర్ర మహేష్ మాదిగ, కొల్లూరు హరీష్ మాదిగ, ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ, కుశంగలకుమార్ మాదిగ, కానుకుంట్ల కోటేష్ మాదిగ, బండారు శివశంకర్ మావయ్య, దర్గా దేవేందర్‌మాదిగ, ఒదిగళ్ల రాజు మాదిగ సింహాద్రి, మనోజ్‌కుమార్‌మాదిగ, సల్లయాదగిరిమాదిగ, మంద వెంకటేష్,మూడంపల్లి శివ మాదిగ,గూడెంకి లక్ష్మీనరసింహ,వంకరి శ్రీకాంత్ ,కోళ్ల శివ, గణేష్ మాదిగలు పాల్గొన్నారు.



భువనగిరిలో..

భువనగిరి : భువనగిరిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియన్ కళాశాల అవరణ ఎదురుగా ఎమ్మోర్పీఎస్ జెండా ఆవిష్కరించారు.హైదరాబాద్‌లో జరిగే మాదగల ఒక రోజు దీక్షలకు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కొండాపురం శ్రీనివాస్ మాదిగ, బొడ్డు నర్సింగరావు మాదిగ, గంగారం అంజయ్య మాదిగ, సిల్వర్ అశోక్ మాదిగ, కాశపాక ఎల్లయ్య మాదిగ, గంగారం సామిమాదిగ, ముత్యాల వెంకటేశ్వర స్వామి వారి తర్వాత బుచ్చాల వెంకటేష్ మాదిగ, గంగారం మధు మాదిగ, సల్ల రేణుక మాదిగ, కుశంగల రాజు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : పట్టణ కేంద్రంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షులు ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎంఆర్‌పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు మంద శంకర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి బూడిద జానీ మాదిగ, మండల అధ్యక్షులు సుంచు ప్రేమ్, సీనియర్ నాయకులు భిక్షపతి, నాయకులు గోపి నాగరాజు మాదిగ, మటూరి నవీన్ మాదిగ,వద్దిగాళ్ల రాజు మాదిగ, బూడిద నవీన్ మాదిగ, బూడిదసింహాద్రి మాదిగ, బూడిద చంటి మాదిగ, బూడిద శివ మాదిగ, జాంగా మచ్చి మాదిగ,బుగ్గ శివ మాదిగ,వద్దిగాళ్ల క్రాంతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ భవన్‌కు బయల్దేరిన టీడీపీ నాయకులు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబోయిన రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భవన్‌కు బయల్దేరారు.బయల్దేరిన వారిలో భువనగిరి నియోజకవర్గం నాయకులు రేపు బీరప్ప, సిద్ధగోని ధనంజయగౌడ్, మాడుగులఉపేందర్, నాగమల్లయ్య, భిక్షపతి, పాండునాయక్, భిక్షపతి పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం జులై 08, 2024 www.navatelangana.com

మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

నవతెలంగాణ-నకిరేకల్

శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన దానబోయిన శేఖర్ అస్వస్థతకు గురవడంతో నల్గొండ రివర్స్ హాస్పిటల్‌లో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు.చికిత్సకు డబ్బుల్లేక బాధపడుతున్నాడని తెలుసుకొని ఈ నిరుపేద కుటుంబానికి ఆదివారం నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు నల్లగొండలోని ఆస్పత్రికి వెళ్లి భార్య అరుణకు రూ.20,200 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కర్నాటి నరేష్, పొట్టబత్తుల మధు, డిజె శ్రీను, పామనగుండ్ల ఉపేందర్, దోరేపల్లి అనిల్, పోలేగని రాజు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి యువకుడు మృతి



నవతెలంగాణ-చివ్వెంల

పురుగులమందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని కుడకుడలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై కనకరత్నం తెలిపిన వివరాల ప్రకారం కుడకుడ గ్రామానికి చెందిన గుడ్డేటి మహేష్(28)కి ఒక సంవత్సరం క్రితం అదే మండలంలోని గాయంవారిగూడెం గ్రామానికి చెందిన నాగలక్ష్మితో వివాహం జరిగింది. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావటంతో 6 నెలల క్రితం ఇద్దరు విడిపోయారు. మహేష్ అప్పటి నుండి తాగుడుకు బానిస అయ్యాడు. అతని తల్లి మందు ఎందుకు తాగుతున్నావని మందలించింది. శనివారం సాయంత్రం ఇంట్లో తల్లితో గొడవపడి ఆమె బయటికి వెళ్లడం చూసి పురుగుల మందు తాగి కింద పడిపోయాడు. తల్లి ఇంట్లోకి వచ్చి చూడగానే కింద పడిపోయి ఉన్న మహేష్ ను సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. మృతుని తల్లి యల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కనకరత్నం వెల్లడించారు.



నమాత్‌పల్లి-తుక్కాపూర్ రోడ్డు బీటీ రోడ్డు వేయాలి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలం నమాత్‌పల్లి గ్రామంలో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ప్రజా సమస్యలపై ప్రభుత్వం వెంటనే గ్రామంలో ధ్వంసమైన ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించాలని, నమాత్‌పల్లి టు తుక్కాపూర్ వెళ్లే దారిని బిటి రోడ్డు వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మండల కార్యదర్శి మాటూరు బాలరాజుగౌడ్, దయ్యాల నర్సింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 25 ఏండ్ల కింద నిర్మించిన ఎస్సీ కాలనీ, అంతర్గతసీసీ రోడ్లు పూర్తిగా గుంతలమయమై ధ్వంసం అయ్యాయన్నారు.ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైె ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, అధికారులు తక్షణమే స్పందించి ఎస్టిమేషన్ వేసి సీసీరోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.నమాత్‌పల్లి టూ తుక్కాపూర్ రోడ్డు బీటీ రోడ్డు మంజూరు చేయాలని వంగాల ఎల్లయ్య బావి వద్ద పెద్దఎత్తున గుంతలమయమైందన్నారు.మట్టి పోసి మరమ్మతులు చేయాలని కోరారు.గ్రామంలో కోళ్ల ఫారాల వ్యర్థాలు తిని వీధి కుక్కలు మనుషులను పశువులపై దాడి చేస్తున్నాయని, వాటిని అరికట్టాలని, రోడ్ల వెంబడి పేరుకుపోయిన చెత్తాచెదారం పరిష్కరించి దోమల మందు పిచికారి చేయాలన్నారు.సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అక్కడక్కడ వీధిలైట్లు పోయాయని లైట్లు వేయాలని అధికారులను కోరారు. ప్రజా సమస్యలపై జరగబోయే తహసీల్దార్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని కార్యకర్తలను ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి ఎల్లాంల వెంకటేశం, మండల కమిటీ సభ్యులు జిట్టా అంజిరెడ్డి, వికలాంగుల సంఘం జిల్లా నాయకులు సుప్పంగ ప్రకాష్, సీపీఐ(ఎం) నాయకులు బత్తిని దానయ్యగౌడ్, ఐతరాజు కిష్టయ్య, బీనబోయిన ముత్యం ప్రకాష్ పాల్గొన్నారు.

చిన్నేరువాగుపై బిడ్జి నిర్మాణం చేపట్టాలి

భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ శాఖ ఆధ్వర్యంలో వాగును సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహులు మాట్లాడుతూ నిత్యం భువనగిరి ,బీబీనగర్, పోచంపల్లి మండల పరిధిలోని గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ చిన్నేరువాగు నుండి అనేక మంది తమ అవసరాల కోసం ప్రయాణించడం జరుగుతుందనారు. వర్షాకాలంలో వాగులోని నీళ్ల వంతెనపై నుండి పోవడం వలన ప్రజలు తమ రాకపోకలకు అంతరాయం కలుగుతుందని వెంటనే ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. గతం ప్రభుత్వంలో ఎంఎల్ఏ , మంత్రికి పలు సందర్భాల్లో వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.ఈ ప్రభుత్వంలో ఉన్నటువంటి జిల్లా మంత్రి, ఎంఎల్ఏ, ఎంపీ తక్షణమే స్పందించి ఈ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొల్లేపల్లి కుమార్, గ్రామశాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, ఏదునూరి వెంకటేష్, నాయకులు కడమంచి నర్సింహ,ఎండి షాబుద్దీన్ ,గంగనోయిన బాలనరసింహ, తోటకూర మల్లేష్, రాయపురం సురేష్, గంగాదరి వెంకటేష్ పాల్గొన్నారు.

కేర్చిపల్లి- సుంకిశాల గ్రామాల మధ్య మెటల్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

వలిగొండరూరల్: కేర్చిపల్లి-సుంకిషాల గ్రామాల మధ్యన అధ్వానంగా మారి రైతాంగానికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న మెటల్‌రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ కమిటీ సభ్యులు కందాడి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలో సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కేర్చిపల్లి-సుంకిశాల గ్రామాల మధ్యన రైతులు తమ పొలాల వద్దకు వెళ్లే మెటల్ రోడ్డు పూర్తిగా గుంతలమయమై రోడ్డుపై ప్రయాణం చేసే రైతులను ప్రయాణికులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతుందన్నారు.20 కింద వేసిన రోడ్డును గత ప్రభుత్వం అధికారులు, ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో పూర్తిగా గుంతలమయమై అనేకమంది రైతులు వర్షాకాలంలో ఆ గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారన్నారు.వెంటనే మండల, జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స్పందించి మెటల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో ఇండ్ల మధ్య ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి రోడ్డు పక్కన వేయాలని విద్యుత్ లైన్లు లేని వీర్లగడ్డలోని చివరి ప్రాంతంలో నూతన విద్యుత్ స్తంభాలు వేసి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని కోరారు. గ్రామంలో 15 కుటుంబాలకు ఇండ్లు లేక గుడిసెలు, చిన్నచిన్న రేకుల ఇళ్లలో నివసిస్తూ కాలం గడుపుతున్నారన్నారు.గ్రామంలో ఇళు లేని పేదలందరికీ ఇండ్లను మంజూరు చేయాలని, వీర్ల గడ్డ నుండి అటు వెలువర్తి ఇటు కేర్చిపల్లి గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డుకు లింకుగా ఉన్న 1000 మీటర్ల మేరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కల్కురి ముత్యాలు,సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి దయ్యాల సత్యరాములు, నాయకులు లోడే మల్లయ్య కందకట్ల సాయిరెడ్డి, దయ్యాల మల్లేశం, గ్రామానికి చెందిన రైతులు దయ్యాల ఐలయ్య,ఐలయ్య ఉంగరాల శ్రీను,బండారు జంగయ్య,ఏనుగు బానురెడ్డి,బండారు యాదమ్మ,శ్యామల లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిలో..



భువనగిరిలో..



భువనగిరిలో..



వలిగొండలో...

ఇండోర్‌స్టేడియం శుభ్రంగా ఉండేటట్టు చూడాలి

భువనగిరిఅర్బన్ : భువనగిరి పట్టణం లోని ఇండోర్ స్టేడియంలో అపరిశుభ్రతకు నిలయంగా మారిందని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయకృష్ణ అన్నారు. పట్టణకేంద్రంలో ఉన్న ఇండోర్‌స్టేడియాన్ని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండోర్ స్టేడియంకు నిత్యం క్రీడాకారులు, వస్తుంటారన్నారు.ఇండోర్ స్టేడియం పెద్దపెద్ద చెట్లతో నిండిపోయిందని తెలిపారు. ఇండోర్ స్టేడియంకు ప్రధానద్వారం వద్ద గేటును ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చేయాలని కోరారు. ఇండోర్ స్టేడియం ఆట స్థలాన్ని శుభ్రం చేసి ఆడుకునే విధంగా మున్సిపల్ అధికారులు శుభ్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, వనంరాజు, శాఖా కార్యదర్శి వల్దాస్ అంజయ్య, పట్టణ నాయకులు కొత్త లక్ష్మయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి మొహర్రం నెల ప్రారంభం

- కొలువు దీరనున్న ఫీర్లు
- గ్రామాలలో పది రోజుల పాటు పండుగ వాతావరణం
- మతసామరస్యానికి ప్రతీకంగా మొహర్రం

నవతెలంగాణ-భువనగిరి

నెల వంక కనింపచడంతో ఈ నెల 8వ తేది నుంచి ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొలి నెల మొహర్రం నేటి నుంచి ప్రారంభం కానుంది. మొహర్రం నెల వంక కనిపించగానే గ్రామాలలో పీట్లు కోట్టాల వద్ద పీట్లు నెలకొల్పి పది రోజుల పాటు కులమాతాలకు అతితీంగా పండుగ వాతవరణం గ్రామాలలో నెలకొంటుంది. ఈ నేపథ్యంలో ముస్లింలు మొహర్రం నెల పదవ రోజు ఆషఉరా జరుపుకుంటారు. కర్బలా యుద్ధం జరిగిందే ఈ నెలలోనే. ఉమయ్యద్ యాజిద్ ఐ సైన్యానికి మహమ్మద్ ప్రవక్త మనవడు, హజరత్ అలీ కుమారుడు ఇమామ్ హుసేన్ ల మధ్య కర్బలాలో యుద్ధం జరిగింది.ఈ యుద్ధంలో ఇమామ్ హుసేన్ అమరులవుతారు. పదవ రోజు ఆషఉరా రోజున షియా ముస్లిములు అమరవీరులకు ఆల్విదా తెలుపుతూ గుండెలు బాదుకొని రక్తం చిందిస్తారు. సున్నీ ముస్లిములు మాత్రం ఆ రోజు ఉపవాసం ఉంటూ ప్రార్థనలు జరుపుతారు. పీర్ల ఊరేగింపు. మొహర్రం పండుగ సందర్భంగా గ్రామాలలో పట్టణాలలో పీర్లను కూర్చొబెడతారు.తొలిరోజు నుంచి పది రోజుల వరకు వివిధ రకాల అలంకరణలు, ప్రార్థనలు చేస్తారు. ఈ పీర్లను కేవలం ముస్లిములే కాదు.. హిందువులు కూడా పూజిస్తారు. ఈ సందర్భంగా చాలా మంది బెల్లంతో తయారు చేసిన తీపి పదార్థాన్ని, అలాగే రొట్టెలను సమర్పించుకుంటారు. అనంతరం పదో రోజున పీర్లను ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సమయంలో హజరత్ ఇమామ్ హుస్సేన్‌కు గుర్తుగా పంజా(ప్రతిమ)లను ఊరేగించి తమ సంతాపాన్ని తెలియజేస్తారు. దీనికి ముందు అగ్నిలో కూడా పాదాలతో నడుస్తారు. ఆ సమయంలో వారి పాదాలకు ఏ చిన్న గాయం కూడా అవ్వదు. ఇదంతా అల్లాహ్ మహిమే అని ముస్లిం పెద్దలు చెబుతారు. ఇలాంటి ఆచారాన్ని పూర్వకాలం నుండి నేటి ఆధునికకాలంలోనూ ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు.శుభకార్యాలు నిర్వహించరు.మోహర్రం నెలలో ముస్లింలు ఎలాంటి శుభాకార్యాలు నిర్వహించారు.మొదటి నుంచి ప్రారంభమైన ఆచారం నేటికీ చాలాచోట్ల కొనసాగుతోంది.



గ్రామాలలో పీర్ల ప్రతిమలను కూర్చొబెట్టిన వారు ఎర్రగా మండే నిప్పు కణికలలో నడుచుకుంటూ వెళ్తారు. మరోవైపు మహ్మద్ ప్రవక్త కుటుంబానికి చెందిన వ్యక్తులు అమరులైన తమ పెద్దలను తలచుకుంటూ వారికి సంతాపంగా రెండురోజుల పాటు ఉపవాస దీక్షను పాటిస్తారు. అయితే మొహర్రం నెలలో ముస్లింలు తమ ఇళ్లల్లో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించరు.



ఫెన్సింగ్ ధ్వంసం పట్ల చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

తన వ్యవసాయ క్షేత్రంలో ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన రైతు ఎల్లబోయిన బిక్షం కోరారు. మండల పరిధిలోని అన్నారం గ్రామ శివారులో తనపేర ఉన్న సుమారు 3 ఎకరాల 8 గుంటల భూమికి ఎలాంటి సంబంధం లేని అన్నారం గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు తనపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో దాడి చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇట్టి భూమిపై తాను కోర్టుకు వెళ్లి ఆర్డర్ తీసుకువచ్చి వ్యవసాయం చేస్తున్నాను. ఇట్టి భూమి విషయంపై కోర్టు పరిధిలో విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 9న తుది విచారణ ఉండగా శనివారం అర్ధరాత్రి కొంతమంది దుండగులు తన వ్యవసాయ భూమిలో ఉన్న సుమారు రూ.6లక్షల విలువగల ఫెన్సింగ్ రాళ్లను ధ్వంసం చేశారని ఆరోపించారు. ఇట్టి ఘటనపై పోలీస్ అధికారులు పూర్తి విచారణ చేపట్టి వారి నుండి నాకు ప్రాణహాని ఉందని, కావున తనకు న్యాయం చేయాలని కోరారు.

బతుకమ్మకుంటను బతికించండి

- మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బతుకమ్మ కుంట చెరువు భూముల్లో అనధికారికంగా కొనసాగుతున్న నిర్మాణాలను తొలగించి చెరువు భూములను కాపాడాలని మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకనబోయిన రమణ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండ పట్టణానికి ఆనుకొని ఉన్న వల్లభ రావు చెరువు, బతుకమ్మ కుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేండ్లుగా వల్లభరావు చెరువు భూములు అన్యాక్రాంత మవుతున్నాయని పోరాటం చేస్తున్నానని తెలిపారు.గతంలో జిల్లా యంత్రాంగం కదలి వచ్చి చెరువు భూముల్లోని నిర్మాణాలను డోజర్‌లను పెట్టి మరీ కూల్చివేశారని, కానీ సర్వే చేసి నూతన హద్దురాల్లను నాటి చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయాలని పలుమార్లు అధికారులను కోరినా ఫెన్సింగ్ వేయలేదన్నారు. రెవెన్యూ అధికారులు సర్వే చేయకుండా అశ్రద్ధ చేయడం వల్లే యదేచ్ఛగా భూ కబ్జాలు చేసి నిర్మాణాలను చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకుని కట్టడాలను కూల్చి వేయాలని కోరారు. కబ్జాలకు ఒడిగట్టి కట్టడాలు చేసినవారు స్వచ్ఛందంగా అక్కడి నుండి వైదొలగనిచో చట్టపరమైన చర్యలతో శిక్షలకు గురికావాల్సి ఉంటుందన్నారు.కోర్టుల పరంగా కూడా వెళ్తూ న్యాయపరంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి చెరువు భూముల్లో నిర్మితమైన అన్ని కట్టడాలను సమూలంగా కూల్చి వేస్తామని హెచ్చరించారు.



నోట్‌బుక్స్, సామగ్రి వితరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రాజమాత ఫౌండేషన్, సీఎస్ఆర్ ఫౌండేషన్ హైదరాబాద్ సౌజన్యంతో 12వ వార్షికోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో ఆదివారం పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ, ఇతర పేదల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, ఇతర సామగ్రి వితరణ చేశారు.ఈ సందర్భంగా చైర్మెన్ ఉదయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఇప్పటికే హైదరాబాదులో నిత్యం అన్నదానం, రక్తదానం, పేద శవాలకు అంత్రక్రియలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, జర్నలిస్టు ఎండి సాదత్‌అలీ, మాజీ కోఆప్షన్ వాజిద్ అలీ, కాంగ్రెస్ నాయకులు ఎండి. సర్వర్‌అలీ, షబ్బీర్ హుస్సేన్, ఖైసర్, ఆసిఫ్‌అలీ, అమీన్ పాషా, లక్ష్మణ్, రాజేష్, జానీ, సిద్దిక్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి భవనానికి నిధులు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలకేంద్రంలో నూతన పద్మశాలి భవనం నిర్మాణం కోసం రూ.20 లక్షలు కేటాయించాలని కోరుతూ నార్కట్‌పల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన నార్కట్‌పల్లి టౌన్ అధ్యక్షుడు గర్దాస్ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్,కాంగ్రెస్ నాయకుడు సత్తయ్య, సామల చంద్రమౌళి,నామని ప్రభాకర్,చలమల దశరథ,గంజి కేశవులు, సుంకి శ్రీను, కర్నాటి శ్రీరంగం సంగిశెట్టి వేణు, పానకాల శివకుమార్, మిరియాల నగేష్ తదితరులు ఉన్నారు.





కళాకారుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కళాకారులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంగా ఉండి పోరాటం చేయాలని సీనియర్ కళాకారుడు దొంతగాని సత్యనారాయణ అన్నారు. ఆదివారం ధూళిపాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 25 నుండి 27 వరకు రాష్ట్రస్థాయిలో జానపద పౌరాణిక కళా ప్రదర్శనను నిర్వహించాలన్నారు. అర్హులైన కళాకారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం కోసం కళాకారులంతా కలిసి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి తమ సమస్యలను తెలియజేయాలన్నారు. రాష్ట్రస్థాయి కళా ప్రదర్శన ఉత్సవాల నిర్వహణ కోసం ముడుంబా దామోదరచార్యులు సీనియర్ కళాకారుడు తన తండ్రి నరసింహాచారుల పేరు మీదుగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు అదేవిధంగా కళాకారులు కూడా రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు ఆర్థిక సహాయం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కళాకారులు జొన్నలగడ్డ గోవింద్ గోపన్న వెంకటేశ్వర్లు కొమరబోయిన భద్రాచలం చెన్నకేశవులు కిషోర్ భవాని దాసరి సుకన్య రత్న సింగారం రాజా చప్పుడు బిక్షం దాసరి ధనమూర్తి రామారావులు పాల్గొన్నారు.

'సీత్లా భవాని పండుగను ఒకే రోజు జరుపుదాం'



నవతెలంగాణ-తుంగతుర్తి

గిరిజనులు ఎంతో పవిత్రంగా జరుపుకునే సీత్లా భవాని (దాటుడు) పండుగను వేరువేరు తేదీలలో కాకుండా గిరిజనులు అందరూ ఒకేసారి ఈ నెల 9న మంగళవారం రోజు జరుపుకొని జాతి ఐక్యతను చాటుదామని సూర్యతండ మాజీ సర్పంచ్ మండల గిరిజన నాయకులు లకావత్ యాకు నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆదివారం మాట్లాడుతూ ప్రకృతిని పూజించడం, ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకతని, గిరిజనుల కట్టు, బొట్టు, వేషధారణ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు అతి పవిత్రమైనవి అని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ మాసంలో వచ్చే నాలుగు మంగళ వారాలలో వేరువేరుగా దాటుడు పండుగ జరుపుకుంటారు. అయితే అలాకాకుండా ఇక నుంచి బంజారా గిరిజనలంత ఒక్కటై శుక్లపక్షం (చాందినీ రాత్) మొదటి మంగళవారం జరుపుకోవాలని కోరారు.

ఎంపీటీసీకి వీడ్కోలు సమావేశం, సన్మానం



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు అనాజీపురం ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్‌కు ఆదివారం పదవివిరమణ శుభాకాంక్షలు తెలిపి, భువనగిరి రాంనగర్ వాకింగ్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాకింగ్ క్లబ్ ప్రెసిడెంట్ తాడెం రాజశేఖర్, గౌరవాధ్యక్షులు చింతకింది కృష్ణమూర్తి, రేణిగుంట విటల్, మందడి జనార్దన్‌రెడ్డి, పాదం రవీందర్, మందడి వెంకట్ రెడ్డి, సాబర్ కార్ వెంకటేష్, చామల వెంకటనారాయణరెడ్డి, పాశం శంకర్‌రెడ్డి, ఇస్తారి , కొండా శ్రీనివాస్, గోదా శ్రీనివాస్, బుర్ర కిష్టయ్య రాచర్ల వెంకటేష్, భానుక రాధాకిషన్, కదారి నరేష్, సురేష్ పాల్గొన్నారు.

రాముడి పేరుతో బీజేపీ రాజకీయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మునుగోడు

రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం మునుగోడు మండలపరిధిలోని కల్వకుంట్ల గ్రామంలో మునుగోడు నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రభుత్వ రంగ సంస్థలను బడాకార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నదని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. నిరంకుశత్వ, మతోన్మాదం, రాజకీయాలు భారతదేశానికి ప్రమాదమని ప్రజలు తీర్పు చెప్పారని, మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వానికి ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహించి, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. నీట్ పేపర్ లీకేజీ కారణమైన కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి, కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నేటికీ మణిపూర్ మంటలు ఎగిసిపడుతున్న ఆ రాష్ట్ర ప్రభుత్వం



బాధ్యత వహించి నాగ, కుకీజాతుల మధ్య శాంతిని నెలకొల్పాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి దేశంలోని రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వంఎన్నికల ముందు ఏటా 2000 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ అమలు చేయకుండా, నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా నిరుద్యోగులను కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం 3 నేరచట్టాలను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ఫెడరల్ విధానాన్ని అనుసరించి రాజకీయాలతో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.రాజ్యాంగ సంస్థలైన ఈడీ, సీబీఐ, ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థలుగా ఉండే విధంగా చూడాలన్నారు. విద్య, వైద్య రంగాలను కార్పొరేట్‌శక్తుల నుండి విడిపించి ప్రభుత్వరంగంలో ఉంచాలన్నారు. భారతీయ పౌరసత్వ చట్టాలు అన్నిటిని గౌరవించి భిన్నత్వంలో ఏకత్వని కాపాడాలని కోరారు.'పార్టీ- ప్రజాసంఘాల నిర్మాణం' అనే అంశంపై సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుల తుమ్మల వీరారెడ్డి బోధించారు.క్లాస్ ప్రిన్సిపల్‌గా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అయితగోని విజయ్‌కుమార్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య,నాంపల్లి చంద్రమౌళి, మండలకార్యదర్శులు మిర్యాల భరత్, ఏర్పులయాదయ్య, వరికుప్పలముత్యాలు, బొట్టుశివకుమార్, జెర్రిపోతుల ధనంజయగౌడ్, నారగోని నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



వడ్డేపల్లి లక్ష్మయ్య నేతకు సన్మానం

నవతెలంగాన-చిట్యాలటౌన్

చిట్యాల మండలం తాళ్లవెల్లెంల,వేంబాయి గ్రామాల అభివృద్ధికి ఐదేండ్ల కాలం పాటు ఎంపీటీసీగా వడ్డేపల్లి లక్ష్మయ్య నేత ఎనలేని కృషి చేశాడని పలువురు నాయకులు పేర్కొన్నారు. చిట్యాల మండలం తాళ్ళవెల్లెంల గ్రామ ఎంపీటీసీ సభ్యుడుగా ఐదేళ్ళ పదవికాలాన్ని పూర్తి చేస్తున్న వడ్డేపల్లి లక్ష్మయ్యను ఆదివారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పదవి కాలాన్ని పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులు ప్రజా సేవను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మెన్ కాటం వెంకటేశం, పీఏసీఎస్ చైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, నాయకులు పజ్జూరి అజయ్ కుమార్‌రెడ్డి, అద్దెల లింగారెడ్డి, చికిలంమెట్ల సైదులు, జనగాం అంజయ్య, పామనగుళ్ళ అంజయ్య, పామనగుళ్ళ బుచ్చిరాములు, జోగు లింగస్వామి, నక్క శ్రీశైలం, జోగు సురేష్, ఏరుకొండ నరసింహ, ఆవుల సుందర్ పాల్గొన్నారు.



గోదారి జ్యోత్స్నకు ఆర్థికసాయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తల్లితండ్రులను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఉండి ప్రభుత్వ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ఉదారి జోస్నకు పట్టణానికి చెందిన డాక్టర్ అనిల్ కుమార్ కుమార్తె హాసిని ఆదివారం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా భవిష్యత్తులో కూడా తన వంతు సహాయ సహకారాలు జోష్నాకు అందిస్తానని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా హాసినిని పలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి శ్రీనివాస్ కోలా నాగేశ్వరరావుముషం సత్యనారాయణ నాగేశ్వరరావు దేవరం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కతాలగూడలో పాపన్న విగ్రహ భూమి పూజ



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బహుజన యుద్ధ వీరుడు గౌడ జాతి ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నల్గొండ పట్టణంలోని 11వ వార్డు కతాల గూడెంలో నిర్మించడానికి ఆదివారం నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పాలకూరి సంతోష్‌గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో గౌడజాతి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. గౌడు, కల్లుగీత కార్మికులకు వైన్‌షాపు టెండర్లలో 50 శాతం రిజర్వేషన్ అవకాశం కల్పించాలని కోరారు. కల్లుగీత వృత్తి రక్షణ కోసం కల్లుగీత కార్మిక సంఘాలకు ఐదెకరాల భూమి ఇచ్చి తాటి, ఈత వనాల పెంపు కోసం ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దాతల సహకారంతో రెండు నెలల్లో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు పజ్జూరి ప్రదీప్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ దండెంపల్లి సత్తయ్య గౌడ్, దండెంపల్లి అనిల్ గౌడ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యగౌడ్, పజ్జూరి పరమేష్‌గౌడ్, పజ్జూరి సైదులుగౌడ్, బొడిగ జానయ్యగౌడ్, ప్రవీణ్ గౌడ్, మధుగౌడ్, నర్సింహాగౌడ్, గోపిగౌడ్, సతీష్‌గౌడ్, శివగౌడ్, రాజుగౌడ్, చింటూగౌడ్, శ్రీనుగౌడ్, యాదయ్యగౌడ్, సన్నీగౌడ్,బాలు గౌడ్, దేవేందర్‌గౌడ్, నగేష్‌గౌడ్, ఐలయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలో ప్రమాదవశాత్తు కార్మికుని మృతి



నవతెలంగాణ-కేతెపల్లి

పరిశ్రమలో ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి చెందిన సంఘటన కేతెపల్లి మండలంలోని చీకటిగూడెం గ్రామ శివారులో కనకదుర్గా స్పాంజ్ ఐరన్ కంపెనీ లో ఆదివారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..కేతెపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన పెసరవెంకట్‌రెడ్డి(55) ఐదేండ్లుగా చీకటిగూడెం గ్రామ శివారులోని కనకదుర్గ స్పాంజ్ ఐరన్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ప్రతిరోజు మాదిరిగానే ఆదివారం వెంకట్‌రెడ్డి కంపెనీలో విధులకు హాజరయ్యాడు. వెంకట్‌రెడ్డి కంపెనీ రెండో అంతస్థులో మెట్లు ఎక్కుతుండగా అక్కడ మెట్లు విరిగి ఒకసారిగా కిందపడ్డాడు.కిందపడిన వెంకటరెడ్డిని తోటికార్మికులు గమనించి యాజమాన్యానికి తెలియజేయగా వెంటనే సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించారు.వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెంది ఉన్నాడని చెప్పారు. మృతుడు వెంకటరెడ్డి కి భార్య కూతురు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకట్‌రెడ్డి కుటుంబాన్ని కంపెనీ యాజమాన్యం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని బంధుమిత్రులు, స్థానికులు కోరుతున్నారు.



చిన్నారుల ప్రతిభ అద్భుతం

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలోని పద్మావతి గార్డెన్స్‌లో శనివారం రాత్రి వేణు డ్యాన్స్ అకాడమీ చే నిర్వహించిన డ్యాన్స్ ప్రోగ్రాంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో గడిపారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య కి చిన్నారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత పిల్లలు డ్యాన్సులు చేశారు. చేసిన డ్యాన్సులను బీర్ల ఐలయ్య వీక్షించారు. చిన్నారుల ప్రతిభ ను చూస్తూ వారి తల్లిదండ్రులు కళ్ళలో వస్తున్న ఆనందం ఒక ఐఏఎస్, ఐపీఎస్‌లను సాధించినట్లుగా ఉందన్నారు.. చిన్నారుల డ్యాన్సులు చాలా సంతోషాన్నిచ్చాయన్నారు. డ్యాన్స్ మాస్టర్ వేణు డ్యాన్సర్స్ అందరికీ తన తరఫున ప్రభుత్వం తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. ఆహ్వానితులకు, చిన్నారులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- సవర్ లచ్చమ్మతల్లి పండుగలో ఎమ్మెల్యే మందుల సామేలు



నవతెలంగాణ తుంగతుర్తి

సవర్ లచ్చమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తల్లి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని తల్లిని వేడుకుని దేవాలయ అభివృద్ధికి తన వంతుగా 50 వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి జనార్ధన్, మండల పార్టీ నాయకులు చింతకుంట్ల వెంకన్న, తప్పెట్ల శంకర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యేకు అవగాహన లేదు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్

నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే మందుల సామేలుకు అవగాహన లేదని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కాడని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం మోత్కూరు మండలం దత్తప్ప గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్షాల చర్యల్లో భాగంగానే మోత్కూర్, తిరుమలగిరి, మున్సిపాలిటీ అడ్డగూడూరు సింగిల్ విండో నూతనకల్ సింగిల్ విండో కానీ, తమ పార్టీలోకి రా లేకుంటే డైరెక్టర్లతోనే అధికారం చెయ్యిజిక్కించుకొని ఈరోజు చంకలు గుద్దుకుంటున్నారని అన్నారు. 45 సంవత్సరాలు తాను రాజకీయంలో ఉన్నా కానీ, ఒక శాసనసభ్యులు మీద సొంత పార్టీలోనే ఇంత వ్యతిరేక ఉండటం చూస్తున్నానని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు మీరు చేస్తున్న పనులను చూసి జీర్ణించుకోలేకపోతున్నారని, ఎక్కడ వెళ్లిన మందుల సామేల్‌కు వ్యతిరేకత ఎదురవుతుందని, నిరసనలు జరుగుతున్నాయన్నారు. బికేరు వాగులో దోసెడు ఇసుక తీయని అన్న, ఎమ్మెల్యే ఈరోజు ఇన్ని ఇసుక లారీలు, అక్రమ ఇసుక ఎలా నడుస్తుందని విమర్శించారు. ఈ రోజు ఈ అక్రమ రవాణా మీ పని భాగస్వామ్యం లేదా అని ప్రశ్నించారు. నీ కొడుకులతోనే అక్రమ రవాణా చేస్తున్నది నిజమా కాదా, అది నిరూపించగలవా అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లో ఉన్న అధికారులుమీద మీ కొడుకుల పెత్తనం సాగుతలేదా అని ప్రశ్నించారు. అధికారులు ఎమ్మెల్యే మీరా మీ నాయన నా అని అడిగిన సందర్భాలు లేవా అని విమర్శించారు. అక్రమ సంపాదన అక్రమ రవాణా ఎన్నుకున్న మందుల సామేల్ అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కాడని, ఎమ్మెల్యే మందుల సామేల్ కు,చిత్తశుద్ధి ఉంటే తుంగతుర్తి ఇసుకపోకుండా ఆపాలని, ఏ రకంగా పోయిన నువ్వే బాధ్యత వహించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 7 నెలల అవుతుందని, ఇంత వరకు రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తానని చెప్పారని, కౌవులు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేసారు ప్రజా పాలన అంతా ఒక డ్రామా అని, కాంగ్రెస్ పాలనలో అధికారులల్లో అలసత్వం పెరిగిందని, స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గ్రామాలు మురికి కుంపాలుగా మారిపోయాయని పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేవని అందుకే ప్రజా పోరాటం తప్పదని అన్నారు కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్య వైఖరికి ప్రజా పోరాటం తప్పదని దానికి ప్రతిపక్ష పార్టీగా బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమం చేయబోతుందని, దానికి పార్టీ శ్రేణులు నాయకులు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, గజ్జి మల్లేష్, రాంపాక నాగయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-రాజపేట

మండలంలోని సోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2006-07 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకొని తమ పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం తాము చేస్తున్న వృత్తులను కుటుంబస్థితిగతులను ఒకరికి ఒకరు పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారికి విద్యాభివృద్ధులు నేర్పిన గురువులకు ఘన స్వాగతం పలికి వేదికపై శాలువా, పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులంతా సహపంక్తి భోజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువులు, మహేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, వంశీకృష్ణ ప్రభాకర్, దశమంతరెడ్డి, శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో కనీస వసతులు కరువు

- బయటకు వచ్చిన విద్యుత్ వైర్లు.. వేలాడుతున్న స్విచ్ బోర్డులు
- ఉదయం క్లాస్ రూమ్.. రాత్రికి అదే హాస్టల్ రూమ్



నవతెలంగాణ-కోదాడరూరల్

గురుకుల పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థుల అవస్థ పడుతున్నారని ఓ విద్యార్థి తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం నెమలిపురి గురుకులాల్లో ఓ విద్యార్థి తండ్రి తమ కొడుకుని చూడడానికి గురుకుల పాఠశాలకు రాగా పగిలిపోయిన కరెంటు బోర్డులు తేలిన కరెంటు తీగలు ఉన్నాయని, విద్యార్థులు స్విచ్ వేసే క్రమంలో కరెంట్ షాక్ వస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ బోర్డు పగిలి వైర్లు బయటకు వేలాడుతున్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురుకుల పాఠశాలలో సుమారు 540 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది మొత్తం 32 మంది ఉన్నారు. విద్యార్థులు ఉండే గదులలో విద్యుత్ బోర్డులు పగలడంతో స్విచ్‌లు, ఫిమేల్ సాకెట్లు విద్యుత్ వైర్లతో వేలాడడంతో విద్యార్థులు ఫ్యాను, లైట్ వేయడానికి భయపడుతున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ వీడియో రికార్డ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విద్యార్థులకు తరగతి గదులలో మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల క్లాస్ రూమ్‌లోనే హాస్టల్‌గా మార్చుకొని ఉదయం క్లాసులు రాత్రికి అదే రూమ్ హాస్టల్‌గా మార్చుకుని నిద్రిస్తూ, కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సరైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. అధికారులు స్పందించి విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.





విద్యార్థులకు సౌకర్యాలు మంచిగానే ఉన్నాయి: ప్రిన్సిపాల్ వెంకటేష్

నెమలిపురి కాలనీలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు అన్ని మంచిగానే ఉన్నాయని ప్రిన్సిపల్ వెంకటేష్ తెలిపారు. ఎవరో కావాలనే తమపై బురద జల్లుతున్నారని తెలిపారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మరణించిన వడ్ల మల్లేష కుటుంబ సభ్యులను గ్రామ మాజీ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు పరామర్శించి, రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చౌడబోయిన నర్సయ్య, మహేందర్, ఆంజనేయులు, వడ్ల యాదగిరి, స్వామి, సోమయ్య, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.